# రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం కు అపూర్వ స్పందన



**నిజామాబాద్, జూలై 26 ప్రజా జ్యోతి (బ్యూరో):**
శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన ఉచిత గుండె పరీక్షలు రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం కు అపూర్వ స్పందన లభించినట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రతిమరాజ్ తెలిపారు ఇట్టి కార్యక్రమం ప్రభుత్వ వైద్యశాఖ మరియు అపోలో హాస్పిటల్ సౌజన్యంతో డాక్టర్ అమోల్ గుప్తా వైద్య బృందం నేతృత్వంలో టు డి ఎకో ఉచితంగా




పరీక్షలు నిర్వహించినట్లు ఆమె తెలిపారు మొత్తం 2డి ఎకో పరీక్షలకు 156 మంది చిన్నారులు హాజరయ్యారని, ఆపరేషన్ చేయవలసిన చిన్నారులు 53 మంది అని, ఇతర పరీక్షలకు అవసరమయ్యే చిన్నారులు 21 మందిఅని, ఫాలో అవసరమయ్యే చిన్నారులు 26 మందిని ఇతర గుండె జబ్బు లేని చిన్నారుల సంఖ్య 56 అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్,జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ అశోక్, నోడల్ అధికారి డాక్టర్ సామ్రాట్, మేనేజర్ సచిన్ ,ఆర్ బి ఎస్ కే డాక్టర్ అరవింద్, ఫణీంద్ర, వెంకటేష్ ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# యూనివర్సిటీలకు కేటాయించిన బడ్జెట్‌ను వ్యతిరేకిస్తున్నాం

## యూనివర్సిటీ లో గర్ల్స్ హాస్టల్ ఇంజనీరింగ్ కాలేజీ నిర్మించాలి

## పి.డి ఎస్.యూ

**నిజామాబాద్, జూలై 26 ప్రజా జ్యోతి (బ్యూరో):** రాష్ట్రంలో యూనివర్సిటీలకు కేటాయించిన 500 కోట్ల బడ్జెట్ ను వ్యతిరేకిస్తున్నామని , బడ్జెట్ ను సవరించి తెలంగాణ యూనివర్సిటీకి 200 కోట్లు కేటాయించాలని జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారాపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ విశ్వవిద్యాలయంలో నెలకొన్న సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని తే. యూ రిజిస్టర్ గారికి పి.డి.ఎస్.యూ ఆధ్వర్యంలో శుక్రవారం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ విశ్వవిద్యాలయంలో యూనివర్సిటీ సమస్యలు అనేకం ఉన్నాయని,గర్ల్స్ హాస్టల్,స్టేడియం నిర్మాణం ,నూతన ఉపాధి కోర్సులను తీసుకురావాలని , యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలని , యూనివర్సిటీ అభివృద్ధికి రాష్ట్ర బడ్జెట్ ను సవరించి యూనివర్సిటీకి 200 కోట్ల నిధులను




మంజూరు చేయాలని,రెగ్యులర్ వీసీలను నియమించాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యూ నాయకులు ప్రిన్స్,రవీందర్, అక్షయ్, ఆకాశ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్లిన అధికారులను సన్మానించిన మండల అధికారులు



**ప్రజాజ్యోతి భీమ్ గల్ జులై 26:** నిజామాబాద్ జిల్లా భీంగల్ మండల పరిషత్ కార్యాలయంలో భీంగల్ మండలం నుండి బదిలీపై వెళ్లిన ఎంపీ ఓ శ్రీ గంగా మోహన్ మరియు పంచాయతీ కార్యదర్శులు వినీల్ కిషన్ శ్రీనివాస్ రాజు హేమ అనూష లకు ఎంపీడీవో శ్రీ సంతోష్ కుమార్ ఘనంగా వీడ్కోలు, సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వీడుకోలు గ్రహీతలు మాట్లాడుతూ ఈ మండలంలో పనిచేసిన అనుభవాలను జ్ఞాపకంచేస్తూ ప్రసంగించారు. ఎంపీడీవో



మాట్లాడుతూ అధికారులు తమ సర్వీస్ లోబదిలీలు సాహజమే, మనం చేసిన సేవలు మనం బదిలీ పై వెళ్ళినప్పుడు గుర్తుండేలా సేవలు చేయాలనీ మంచి పేరు తెచ్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అందరు పంచాయతీ కార్యదర్శులు కారోబార్లు మండల పరిషత్ సిబ్బంది ఉపాధి హామీ సిబ్బంది కొత్తగా వచ్చిన ఎంపీఓ శ్రీ జావిద్ ఉపాధి హామీ ఎపిఓ శ్రీ జి నరసయ్య పాల్గొన్నారు.

# భీంగల్ లో ప్రత్యేక వాహనాల తనిఖీ



**భీంగల్ జూలై 26 ప్రజాజ్యోతి:** భీంగల్ పట్టణం లో శుక్రవారం సాయంత్రం పోలీసులు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక వాహనాల తనిఖీ నిర్వహించడం జరిగింది. భీంగల్ సీఐ, ఎస్సై నవీన్ కుమార్, హరిబాబు, ఎంవీఐ వివేకానంద రెడ్డి, ట్రాఫిక్ సీఐ రమేష్ ల



ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించని 26 వాహనాల యజమానులకు జరిమానా విధించారు. ప్రతి ఒక్కరు రొడ్డు భద్రత నిబంధనలు పాటించాలని ఆదేశించారు. రొడ్డు భద్రత నిబంధనలు పాటించని వాహనాల యాజమానులకు జరిమానా విధించడం జరుగుతుందని, అవసరం ఐతే వాహనాలు సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించి డిపార్ట్మెంట్ కు సహకరించాలని కోరారు. ఈ డ్రైవ్ లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

**భీంగల్ జూలై 26 ప్రజాజ్యోతి**



తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న వన మహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్మన్ కన్నె ప్రేమలత, కన్నె సురేందర్ అన్నారు. వన మహోత్సవం కార్యక్రమం లో భాగంగా శుక్రవారం పట్టణం లోని 1, 2, 3, 4 వార్డ్ లలో ఇంటింటికి మొక్కలు పంపిణీ చేశారు. తీసుకెళ్లిన మొక్కలు నాటాలని, నాటిన మొక్కలు సంరక్షించాలని కోరారు. మానవ మనుగడ కొరకు చెట్ల పెంపకం ప్రాధాన్యత వివరించారు. ఈ కార్యక్రమం లో వైస్ చైర్మన్ భగత్, కమిషనర్ వై. రామకృష్ణ, కౌన్సిలర్లు లింగం నాయక్, మూత లత, మూత లింబాద్రి, మోప్మా సిబ్బంది, ఆయా వార్డ్ సభ్యులు పాల్గొన్నారు.

# ఏరుగట్ల మండల తాసిల్దారుగా బాధ్యతలు స్వీకరించిన శ్రీలత

**ఆర్మూర్,జూలై 26 (ప్రజా జ్యోతి)**



ఏర్గట్ల మండల తాసిల్దారుగా శ్రీలత శుక్రవారం రోజు బాధ్యతలు స్వీకరించారు. భీంగల్ మండలంలో తాసిల్దారుగా విధులు నిర్వర్తించిన శ్రీలత బదిలీపై ఏరుగట్ల తాసిల్దారుగా విధులు చేపట్టారు. ఎయిర్ గట్ల తాసిల్దార్ విధులు నిర్వర్తించిన మహమ్మద్ యూసుఫ్ ఆర్డిఓ కార్యాలయంలో డి.ఏ.ఓ.గా బదిలీపైవెళ్లారు. తాసిల్దారుగా బాధ్యతలు శ్రీలత స్వీకరించిన నేపథ్యంలో తాసిల్దార్ కార్యాలయంలో గల డిప్యూటీ తాసిల్దార్, ఆర్. ఐ. కార్యాలయంలో విధులు నిర్వర్తించే సిబ్బంది, ఏరుగట్ల మండలఎం.పీ.డీ.వో. వెంకటేశ్వర్లు, ఎం.పీ .ఓ. శివ చరణ్, కార్యదర్శి జాకీర్ హుస్సేన్, ఏ.వో అబ్దుల్ మాలిక్, ఎస్సై. మచ్చిందర్ రెడ్డి పలువురు నూతన తాసిల్దారుగా బాధ్యతలు స్వీకరించిన శ్రీలతను, బదిలీపై వెళ్లిన మమ్మద్ యూసుఫ్ ను పరిచయం చేసుకొని అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన తాసిల్దార్ శ్రీలత మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల పట్ల, సంక్షేమ పథకాల పట్ల చిత్తశుద్ధితో ప్రతి ఒక్కరికి అందించేలా రాజకీయాల కతీతంగా, పార్టీలకతీతంగా విధులు నిర్వహిస్తూ, కృషి చేస్తానని నూతన ఏర్గట్ల మండల తాసిల్దార్ శ్రీలత పేర్కొన్నారు.

# తొర్తి గ్రామ వాసికి ఏడేళ్ల జైలు శిక్ష

**బాల్కొండ, జూలై 26, (ప్రజా జ్యోతి)**

నిజామాబాదు జిల్లా ఎర్గట్ల మండలం లోని తొర్తి గ్రామానికి చెందిన కుండ చిన్న సాయన్న గారి ఫిర్యాదు మేరకు అదే గ్రామానికి కి చెందిన మునిగే చిన్న లింబన్న డ్రిప్ పైపులు కాల్చి వేయగా , అట్టి విషయం గురించి అడిగితే పిర్యాదు దారున్ని కులం పేరుతో తిట్టి, చంపుతా అని బెదిరించడం వల్ల ఏర్గట్ల పోలీసులు కేసు నంబర్ 58/2020 నమోదు చేసి, అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్, ఆర్మూర్ కు దర్యాప్తు చేసి కోర్ట్ లో చార్జ్ షీట్ ఫైల్ చేయగా ఈరోజు తేదీ 26-07-2024 %ాజ ఉ ాు% కోర్ట్ మేజిస్ట్రేట్ అయిన %ు%. శ్రీనివాస్ నిజామాబాద్ గారు నిందితుడు అయిన మునిగే చిన్న లింబన్న కి ఏడు సంవత్సరాల జైల్ శిక్ష మరియు జరిమానా విధించడం జరిగింది. ఇట్టి కేసు లో ప్రతిభ కనబరిచిన కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ %దీ%. ప్రవీణ్ ను కమీషనర్ ఆఫ్ పోలీస్, నిజామాబాదు గారు అభినందించడం జరిగింది.